# ఋణ విముక్తి

మాధవ రావుకి సుదర్శనానికి తలచుకుంటే చాలు కడుపు రగిలి పోతుంది. ఆరు నెలల నుంచి అసలు మాట అటుంచి వెయ్యి రూపాయిల వడ్డీకి తీసుకున్నదికాక ఇంత వరకు రూపాయి కూడా వడ్డీ కట్టలేదు.

సుదర్శనం రూమ్ కెళ్ళినపుడల్లా తాళం వేసి వుంటుంది. పోనీ ఆఫీసులో పట్టుకుం దామా అంటే ఆఫీసు పటాన్ చెరు వులో వుంది. అతన్ని ఎలా పట్టుకోవాలో అర్థం కావటం లేదు. మీ బాకీ పువ్వుల్లో పెట్టిస్తానంటూ చెవిలో పువ్వులు పెట్టేస్తున్నాడు. ఈసారి వాడ్ని వది లేది లేదు అని తీర్మానించుకున్నాడు మాధవరావు.



ఉద్యోగస్తులకు, బాగా తెలిసిన వాళ్ళకు నూటికి అయిదు రూపాయిల చొప్పున వడ్డీకిస్తారు. దాదాపు ఇరవై లక్షలు తిప్పుతుంటాడు. ఎన్నడూ పైసాకూడా వదిలి పెట్టని మాధవ రావుని చెప్పులరిగేలా తిప్పటం ఒక సుదర్శ నానికే సాధ్యమయింది.

అప్పు ఎలా పుట్టును...?

అప్పు ఎలా ఎగ్గొట్ట వచ్చును...?

అన్న విషయం మీద రీసెర్చి చేసిన స్కాలర్ సుదర్శనం. ఆ విషయం ఈనోట ఆనోట విన్న మాధవ రావుకి కనీసం అస లన్నా వస్తుందా అన్న బెంగపట్టుకుంది.

ఆ రోజు రెండవ తారీకు. సుదర్శనం జీతం అందుకుని వుంటాడని తెలు సుకుని తొమ్మిదింటి కల్లా తయారయి బయలుదేరి బస్ స్టాప్‌కి చేరుకున్నాడు. బస్ రావటంతోనే తోసుకుంటూ లోప లికి ఎక్కేశాడు మాధవరావు.

బస్ ఎక్కాక ముందు నెంబర్ చూడవలసింది అను కుని ఒకింత బాధ పడ్డాడు.

అప్పటికే విపరీత మయిన రద్దీ. ఎంత మంది ఎక్కితే అంత మందిని కూరేస్తు న్నాడు కండక్టర్. చేసేదిలేక బస్సు మధ్యలో నిమిత్త మాత్రుడిలా నిలబడి పోయాడు.

బస్ నిండు చూలాలిలా నెమ్మ దిగా వెడుతుంది. ఎందుకో తలతిప్పి చూసిన మాధవరావు కళ్ళు పెద్ద వయ్యాయి.

సుద ర్శనం అతని పక్కనే వున్నాడు. అతనింకా మాధవరావుని చూడ లేదు. అసలు మాధవ రావుకి దొరకకూడ దన్న వుద్దేశంతోనే రూమ్‌కి తాళమేసి కనిపించిన బస్ ఎక్కే శాడు. భుజంమీద చేయి పడటంతోనే వెనక్కు తిరిగిన సుద ర్శనం ఉలిక్కి పడ్డాడు. మాధవ రావుని చూడగానే పై ప్రాణాలు పైనే పోయాయి. ఇక డబ్బు కొట్టే వరకు వదలడని తెలిసి జారు కోబోయాడు.

మనిషికి మనషికి మధ్య గాలి కూడా చొరబడనంత కిక్కి రిసి వుండటంతో అతని ప్రయత్నం ఫలించలేదు. "మీ బాకీ..." బస్ రొదలో మిగతా మాటల్ని పూర్తిచేయ లేక పోయాడు

"నా బాకీయే. దాని కోసమే వస్తున్నా...జేబులో ఎంతుందో తియ్."

అంతమంది మధ్యలో చొక్కా పట్టుకుని అడగటం తలకొట్టేసినట్లు యింది. జనం మాటలు వినగలుగు తున్నారు తప్ప కనీసం తలకూడా తిప్పలేక పోతున్నారు.

చేసేదిలేక జేబులో చేయిపెట్టి వంద కట్టను తీసి అతి కష్టం మీద నోట్లు లెక్కపెట్టి మాధవరావు చేతికిచ్చి మిగతా మొత్తాన్ని జేబులో కుక్కేశాడు.

అది కలో నిజమో తెలియక నోరు వెళ్ళబెట్టాడు మాధవరావు. ఇక అక్కడే వుంటే వడ్డీ కూడా వసూలు చేస్తా డని గ్రహించి నెక్స్ట్ బస్ స్టాప్‌లో దిగి పోయాడు సుద ర్శనం.

ఋణం తీరిం దన్న ఆనందంకన్నా బాధే ఎక్కువేసింది.

పక్కనే వున్న పాన్‌షాప్ కెళ్ళి "ఏక్ గోల్డ్ కింగ్ సిగరెట్ పాక్" అని ఆర్డరిచ్చి జేబులో చేయిపెట్టి ఉలిక్కిపడ్డాడు.

కారణం జేబు లేదు.

అసలు పాంటుకే జేబుల్లేవని గ్రహించి ఆశ్చర్యపోయాడు.

మరిది ఎలా సాధ్యం...ఆలోచిం చిన మీద పక్కవాడి జేబులో చెయ్యి పెట్టి వుంటానని తెలిసి తెగ బాధపడి పోయాడు.

అది ఎవరి జేబు లోంచో డబ్బులు తీసి నందుకు కాదు. మిగతా డబ్బు తిరిగి జేబులో కుక్కేసినందుకు.

— టి.వి. ప్రసాద్




